:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (07.10.2020)

**01.** పల్లవి :
ఓ పవనాత్మజ ఓ ఘనుడా ।
బాపు బాపనగా పరగితిగా ॥ ॥ ఓ పవనాత్మజ ॥

**02.** చరణం :
ఓ హనుమంతుడ ఉదయాచల ని- ।
ర్వాహక నిజ సర్వప్రబలా ।
దేహము మోచిన తెగువకు నిటువలె ।
సాహస మిటువలె చాటితిగా ॥ ॥ ఓ పవనాత్మజ ॥

**03.** చరణం :
ఓ రవి గ్రహణ ఓ దనుజాంతక ।
మారులేక మతి మలసితిగా ।
దారుణపు వినతా తనయాదులు ।
గారవింప నిటు కలిగితిగా ॥ ॥ ఓ పవనాత్మజ ॥

**04.** చరణం :
ఓ దశముఖ హర ఓ వేంకటపతి- ।
పాదసరోరుహ పాలకుడా ।
ఈ దేహముతో ఇన్ని లోకములు ।
నీదేహమెక్క నిలిచితిగా ॥ ॥ ఓ పవనాత్మజ ॥

\- - -